

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 24 జూలై 2024 9పేజీలు


# స్థానిక సంస్థలు ఆదాయాన్ని పెంపొందించుకోవాలి

2లో

- ఆ దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- గ్రామాలు పటిష్టంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుంది
- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

సూర్య కరీంనగర్ ప్రతినిధి





## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య రాజన్న సిరిసిల్ల.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంతోపాటు విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో నేరసమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలతో స్టేషన్ కు వచ్చే ప్రజల ఫిర్యాదులు స్వీకరించి, ఎలాంటి జాప్యం చేయకుండా వాటిని పరిష్కరించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని,కేసుల దర్యాప్తులో (మిగతా 2లో)



## మహిళా శక్తి కింద లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి



-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. మహిళా శక్తి కార్యక్రమం, స్వశక్తి మహిళా సంఘాల

## బడ్జెట్ పదనిసలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి 8లో..


SOW REAP

**ప్రకటన**

KOSHER CLIMATE

తేదీ:24 జూలై 2024

సోవ్ & రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ వారు కోషర్ క్లైమేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో కార్బన్ ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. ఈ కార్యక్రమము, గోల్డ్ స్టాండర్డ్ ప్రమాణాలను అనుసరించి, “తెలంగాణలో వరి ఉత్పత్తి వల్లన అయ్యే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మెరుగైన నీటిపారుదల పద్ధతి” శీర్షిక పేరుతో కార్బన్ ప్రాజెక్టుగా నమోదు చేయనుంది. సాంప్రదాయ వరి–సాగు పద్ధతిలో నిరంతర నీటిపారుదలకి బదులుగా ప్రత్యామ్నాయ తడి–పొడి (AWD) విధానంతో మెరుగైన నీటి వినియోగం, మరియు కర్బన ఆధారిత GHG- మీథేన్ ($CH_4$) ఉద్గారాలను తగ్గించడం, నెల సారం పెంపొందించడం ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDGs) చేరుకొనుటలో తోడుపడటమేకాక పలువిధానాలలో రైతు జీవనోపాధిని మెరుగు పరుచుటలో కూడా తోడుపడుతుంది.గోల్డ్ స్టాండర్డ్ (GOLD STANDARD, Switzerland) ప్రమాణాలను అనుసరించి, గ్రీన్ హౌస్ వాయు (GHG) ఉద్గగారాలను అదుపు చేయు ప్రాజెక్టుల ధృవీకరణ ప్రక్రియలో భాగంగా ఈ ప్రాజెక్టు నిర్వహణలో ముఖ్య భాగస్వాములైన రైతుసోదరుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలను తెలుసుకొనతలచి తేదీ: 24/08/2024 సమయం: 11:00hrs చిరునామా :పెగడపల్లి రైతు వేదిక,పెగడపల్లి, ఒదెల కామన్ ఎదురుగా, కాల్వశ్రీరాంపూర్ మండలం, పెద్దపల్లి జిల్లా–505162 వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం (పబ్లిక్ మీటింగ్) నిర్వహించనున్నారు. కావున ఈ ప్రాజెక్టులో భాగస్వాములైన రైతు సోదరులకు మరియు ఇతర ప్రజానీకానికి ఇదే మా సాధరపూర్వక ఆహ్వానం. ఈ కార్యక్రమంపై మరిన్ని వివరాలకై దయచేసి దిగువ పేర్కొనబడిన మా ప్రతినిధిని సంప్రదించగలరు. ఈ సమావేశానికి మరియే ఇతర కారణాల వలన హాజరు కాలేని వారు ఈ క్రింద తెలుపబడిన ఈ–మెయిల్/ ఫో. నం. ద్వారా కూడా మీ అభిప్రాయాలను తెలుపగలరు.

**సంప్రదించు వివరాలు:**

పేరు: శ్రీ.ఎన్ మురళీధర్, సంస్థ పేరు: సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్, ఫోన్: 91- 9866204353

ఈ-మెయిల్: murali@sowandreap.in, www.sowandreap.in


## రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్ లపై నిరంతర నిఘా..

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ 2లో

సూర్య జగిత్యాల ప్రతినిధి





## సింగరేణి కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా ధీమా

- కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమంపై సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక సమీక్ష 2లో

సూర్య సెంటినరీ కాలనీ

# స్థానిక సంస్థలు ఆదాయాన్ని పెంపొందించుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామాలు, పట్టణాల్లో ఆదాయాన్ని మరింత పెంపొందించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులతో స్థానిక సంస్థల విధులు- బాధ్యతలపై రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారుల నుంచి విధులు, బాధ్యతలు, ఆదాయం పెంచే మార్గాలపై సూచనలు సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులపైనే ఆధారపడకుండా సానికల సంస్థలు మరింత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. స్థానిక సంస్థల ఆర్థికంగా బలోపేతం అవుతేనే రాష్ట్రము, దేశము పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలు అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను పెంచుకుంటూ ప్రగతి పతంలో పయనించాలని తెలిపారు. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధులు సక్రమంగా వినియోగం అవుతున్నాయా లేదో అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. మంజూరైన నిధులు సక్రమంగా వినియోగించాలని, దుర్వినియోగం కాకుండా చూడాలని తెలిపారు. పక్కాగా వాటిపై ఆడిట్ నిర్వహించాలని, అన్ని రంగాలతో పాటు ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామాలు, జిల్లాలు బలంగా ఉంటేనే రాష్ట్రము, దేశం బలంగా ఉంటుందని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉంటుందని తెలిపారు. అధికారులు ఇచ్చిన సూచనలు సలహాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మాడల్ రిపోర్ట్ తయారు చేసి ఇస్తామని చెప్పారు. ఆదాయం పెంపుపై కొత్త కొత్త ఆలోచనలకు పదును పెట్టాలని సూచించారు.

**కరీంనగర్ కు మంచి కలెక్టర్ దొరకడం అదృష్టం..**

కరీంనగర్ జిల్లాకు అన్ని అంశాలపై అవగాహన ఉన్న మంచి కలెక్టర్ పమేలా సత్పతి దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. అధికారుల సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం ఉందని తెలిపారు. దేశ పునర్నిర్మాణంలో బ్యూరోకాట్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కలెక్టర్లే గవర్నమెంట్ అని, ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టమని తెలిపారు. స్థానిక సంస్థల బలోపేతంపై ప్రభుత్వానికి అత్యుత్తమైన రిపోర్ట్ అందిస్తామని చెప్పారు.

**కొత్త కొత్త ప్రయోగాలు చేయాలి..**

**రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సెక్రటరీ స్మితా సబర్వాల్**

గ్రామాలు, పట్టణాల్లో ఆదాయం పెంచే మార్గాలపై అధికారులు కొత్త కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సెక్రటరీ స్మితా సబర్వాల్ సూచించారు. స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు ఫైనాన్స్ కమిషన్ కీలకపాత్ర పోషిస్తుందని, ఇది తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప అనుభూతిని ఇస్తుందని, కరీంనగర్ గడ్డ తనకెంతో ఇష్టమని తెలిపారు. మున్సిపాలిటీల్లో అనవసర ఖర్చులు తగ్గించుకుంటూ, ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న వినూత్నమైన కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఇక్కడ వాటి అమలు చేయాలని పేర్కొన్నారు. హెూటల్లల్లో వేస్టేజ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆ వేస్టేజ్ను తగ్గించాలని సూచించారు. కొత్త కొత్త ప్రయోగాలతోనే మంచి ఫలితాలు లభిస్తాయని చెప్పారు. ఆ దిశగా అధికారులు ముందుకు సాగాలని సూచించారు. స్థానికంగానే ఆదాయం పెంచుకునే మార్గాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు.

**మహిళల ఆర్థిక అభ్యున్నతికి చర్యలు..**

**స్థానిక సంస్థలు మరింత బలోపేతం..**

**- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**

గ్రామాలు, పట్టణాల్లో మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభిప్రాయపడ్డారు. మహిళా సంఘాల అభివృద్ధితోనే స్థానిక సంస్థలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. స్వశక్తి మహిళా సంఘాలు అప్పగించిన పనులను దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారని కితాబు ఇచ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులు అద్భుతంగా పూర్తి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలను కోటీశ్వరులు చేసే కార్యక్రమంలో భాగంగా ముందుకెళ్తున్నామని వివరించారు. స్థానిక సంస్థల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. అన్ని అంశాలను కులంక్షంగా చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఏం రమేష్, సంకే పెల్లి సుధీర్ రెడ్డి, మాలోతు నెహ్రూ నాయక్, రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం చంద్రకళ, రాయికల్ చైర్మన్ మోర హనుమండ్లు, పెద్దపెల్లి అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిపిఓ రవీందర్, జెడ్పి సీఈవో లు శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని డిఆర్డిఓలు, సీఈవోలు డిపిఓలు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా ధీమా

**-ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటుకు కృషి - ప్రతీ ఒక్కరి ఖాతాల్లోనూ సీఎంపీఎఫ్ జమ చేసేలా చర్యలు**

**- ఆగస్టు నుంచి వెబ్ పోర్టల్ ద్వారా కాంట్రాక్టు సిబ్బంది మస్టర్ల బుకింగ్**

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణిలో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు వీలుగా 30 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తున్నామని... హెచ్ డీ ఎఫ్ సీ శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగికి ఇది అమలు జరుగుతుందని ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం సింగరేణి భవన్ లో ఆయన కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమంపై సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాద బీమా సదుపాయం వర్తించడానికి ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగి హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ లో శాలరీ అకౌంట్ కలిగి ఉండాలని.. ఈ విషయంలో ఏరియా జీఎంలు సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా వారికి అవగాహన కలిగించాలని ఆదేశించారు. ఇప్పటికే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్ బీ ఐ, యూనియన్ బ్యాంక్ల ద్వారా కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని.. అలాగే కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం కోసం హెచ్ డీ ఎఫ్ సీతోనూ ఒప్పందం చేసుకుని 30 లక్షల రూపాయల



ప్రమాద బీమా వర్తింపజేసేలా కృషి చేయడం జరిగిందన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ రంగ బ్యాంక్ల ద్వారా రూ.50 లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయాన్ని కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తింపజేసేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక భద్రత చర్యల్లో భాగంగా వీటిని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామని... అయితే వారి కుటుంబ సభ్యులకు, పిల్లలకు కూడా ఆరోగ్య సేవలు అందించే విషయంపై ఈఎస్ఐ(ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) ఆసుపత్రుల ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలిపారు. మొదటగా కొత్తగూడెం, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం(ఎస్టీపీపీ) లలో ఈఎస్ఐ ఆసుపత్రుల ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.కార్మిక చట్టాలు, కోర్టు దిశా నిర్దేశం ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పీఎఫ్, సీఎంపీఎఫ్, పింఛన్ కోసం జీతంలో కొంత రికవరీ చేసి.. కాంట్రాక్టర్ల ద్వారా అంతే మొత్తాన్ని కలిపి వారి ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని.. ఇది తప్పనిసరిగా అమలు జరిగేలా చూడాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు, పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సకాలంలో సంక్రమంగా జరిగేందుకు వీలుగా వారికి సంబంధించిన మస్టర్లను కూడా వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసే ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. వచ్చే నెల మొదటివారం నుంచి దీన్ని అమలు లోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల వారి మస్టర్ల నమోదు ఆధారంగా జీతాలు , పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సంక్రమంగా జరిగి వారి ఖాతాల్లోకి జమ చేసే వీలుంటుందన్నారు. సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు(ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్), జి.వెంకటేశ్వరరెడ్డి, కార్పోరేట్ జీఎంలు, సింగరేణి భవన్ నుంచి జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్ పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజి తరువాయి)

,నేరస్తులను పట్టుకోవటంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సీసీ కెమెరాలను ఉపయోగించాలన్నారు.కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని,స్టేషన్ అధికారులు ప్రతి రోజు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని,దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీల్కైనంత వరకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.డిఎస్పీ స్థాయి, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు తరచు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను సందర్శిస్తూ స్టేషన్ పరిధిలో నమోదు అయ్యే నేరాలలు,ఇతర అంశాలపై రివ్యూ చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియాపై నిఘా ఉంచి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్ట్ చేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.జిల్లాలో గంజాయి క్రయ, విక్రయాలు,అక్రమ రవాణాపై నిఘా ఉంచి నిర్మూలిస్తూ,యువత గంజాయి బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నేరాల చేదనలో సీసీ కెమెరాల పాత్ర ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్చందంగా ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. సిరిసిల్ల వేములవాడ పట్టణాల్లో 100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే వ్యాపార ,వాణిజ్య సంస్థల్లో తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎంఫైర్స్మెంట్ యాక్ట్ లో భాగంగా సీసీ కెమెరాలు ఉండాలని,ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి తనిఖీ చేసిన సమయంలో సీసీ కెమెరాల లేకున్నా, పని చేయకున్నా సంబంధిత యజమాని పై తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎంఫైర్స్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాధుకర్, శ్రీనివాస్, శ్రీలత, ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా శక్తి కింద లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజి తరువాయి)

రుణాలు వంటి పలు అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకు లింకేజ్ రుణాలతో పాడి పశువుల యూనిట్ల పంపిణీ, పౌల్ట్రీ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాల రుణాల లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మహిళ సంఘాల ఎన్.పి.ఏ రికవరి పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గడువు లోగా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, ఎపిడి సత్యనారాయణ, ఎంపీడీవో వై భాస్కరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఐకేపి ఎపిఎం సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర నిఘా.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర నిఘా కొనసాగుతోందని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు ఉన్న వారికి మంగళవారం ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసులు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, మతపరమైన అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏదైనా నేరానికి పాల్పడిన వారు ఎంతటివారైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కి హాజరు అయిన వారి వివరాలను, ఫోటోలను, సంతకలను తీసుకొన్నారు.

# ఐద్వా రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో జరుగుతాయని, ఈ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ ఐద్వా మహిళా సంఘం నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతోందన్నారు. వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, పసి పిల్లలు, వృద్ధులు అని చూడకుండా దుర్మార్గంగా అత్యాచారాలు, హత్యలు చేస్తున్న నిందితులను కఠినంగా శిక్షించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కేసులు పరిష్కారం వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా పోరాడుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం, పనిచేసే చోట లైంగిక వేధింపులు గృహహింస, భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా



పోరాడి అనేక చట్ సాధించుకుందన్నారు. చట్టసభల్లో 33% రిజర్వేషన్ వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. 13 జిల్లాల్లో న్యాయ సలహా కేంద్రాలు ఏర్పడి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి పథకాలు తీసుకురావాలన్నారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి కావడానికి తెలంగాణ మానవి పత్రికను ఏర్పాటు చేసి 20 సంవత్సరాలుగా నిరాటకంగా కొనసాగిస్తోందన్నారుఅనేక రూపాల్లో వస్తున్న సవాళ్లను ఎదిరించి మహిళా ఉద్యమాన్ని మరింత రెట్టింపు శక్తితో బలమైన ఉద్యమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఐద్వా మహిళా సంఘం ఆ కర్తవ్యాన్ని తీసుకుందన్నారు. ఈ క్రమంలోనే ఉన్నత లక్ష్యాలతో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు కరీంనగర్లో నిర్వహిస్తున్నామని కావున అభ్యుదయవాదులు, శ్రేయోభిలాషులు ఉద్యమానికి హార్థిక,ఆర్థిక సహాయ సహకారాలుఅందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐద్వా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యావ అన్నపూర్ణ, జిల్లా నాయకురాలు పాంబ్రాళ్ల దేవేంద్ర పాల్గొన్నారు.



## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సందేహాల నివృతి

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని రైతు వేదికలో రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు నేరుగా పలు సలహాలను సూచనలను అందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధిక వర్షాల వలన రైతులు తమ పంట పొలాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వరి పత్తి పంటల పైన తెగుళ్ల దాడిని ఎలా అరికట్టాలో వివరించారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం నిర్వహించ బడుతుందని కావున మండల ంలోని రైతులు వారి వారి సందేహాలను ఈ కార్యక్రమం ద్వారా నివృత్తి చేసుకోగలరని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు( ఏడిఏ) సునీత, మండల వ్యవసాయ అధికారి రజిత, వ్యవ సాయ విస్తరణ అధికారులు రాకేష్, తిరుపతి, మమత, రైతులుపాల్గొన్నారు.

## రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోండి

### - వ్యవసాయ అధికారి రజిత

**సూర్య, ఇల్లందకుంట**

రైతు బీమా పథకంకు సంబంధించిన కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు అలాగే బీమా చేసుకోని రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత ప్రకటన ద్వారా తెలియజేశారు. అంతేకాకుండా పాత రైతులు అనగా ఇంతకు ముందు భీమా పొందిన రైతులు భీమాకు సంబంధించిన మార్పులు చేర్పులకు ఈ నెల 30 వరకు అవకాశం ఉన్నందున వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, అలాగే పట్టా బుక్కు కొత్తగా వచ్చినవారు, ఇంతకుముందు బీమా చేసుకోని వారు ఆగస్టు 5 వరకు మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరుచున్నారు. రైతు బీమా కొరకు అప్లై చేసుకోదలచిన వారు 18 నుండి 58 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, అర్హత కలిగిన రైతులు దరఖాస్తు ఫామ్ కు వారి పట్టా బుక్కు జిరాక్స్, ఆధార్ కార్డ్ ,నామిని ఆధార్ కార్డులను జతపరచి క్లస్టర్ వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలను కోరుచున్నారు.

## రైతు రుణమాఫీ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎలగందుల గ్రామంలో ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా మంగళవారం గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి, మంత్రులందరికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం రైతులకు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుండ మల్లేశం గారు, గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే మల్లేశం, మాజీ సర్పంచ్ నిమ్మల అంజయ్య గారు, మంగళపల్లి శంకరయ్య గారు, బోనాల లక్ష్మణ్, గిర్ర రమేష్, జెట్టి సత్యనారాయణ, బోనాల కరుణాకర్, జంగిలి రమేష్, బోనాల అశోక్, జనగం రాజు, కాడే ప్రశాంత్, గొట్టే రేణుక రవి, జంగిలి మల్లయ్య, మిట్ట ఒదయ్య, రైతులు రాచకొండ పరశు రాం, జుట్టు వెంకటయ్య, బోనాల శ్రీనివాస్, శెట్టి రాములు, ఉస్మాన్, ఈరవేణి శ్రీనివాస్, గుండ వెంకటి, నిమ్మల రాజేందర్,కాంగ్రెస్ నాయకులు , రైతులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## అవార్డులు అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320Gకరీంనగర్ లో జరిగిన సేవకు సత్కారం మహా సభలో 2023-24 లయనిస్టిక్ సంవత్సరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మానేరుకు 320G, మల్టీపుల్ యందు బెస్ట్ మెంబర్షిప్ గ్రోత్ అవార్డు, ట్రోఫీని మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి, ప్రస్తుత 320Gగవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అందజేశారు. బెస్ట్ ప్రెసిడెంట్ గా గుండా రాజశేఖర్ కి, బెస్ట్ సెక్రటరీగా వరాల జగన్ కి, బెస్ట్ ట్రెజరర్ గా మహమ్మద్ అక్బర్ కి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో VDG1 లయన్ సింహరాజు కోదండరాములు, VDG 2 లయన్ మొర భద్రేశం , మైక్రో క్యాబినెట్ మెంబర్స్ పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈనెల 31న సమావేశంలో విజయవంతం చేయండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పద్మావతి కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల లోపు సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 27% నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. బీసీల లెక్కలు తీయ మంటే ఈ ప్రభుత్వానికి బాధ ఎందుకని ప్రశ్నించారు. ఇచ్చిన మాట విదంగా బీసీ కులగలను చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఈ హామీని నెరవేర్చాలని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కామారెడ్డి టు కరీంనగర్ యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ యాత్ర ఈనెల 31న కరీంనగర్లో జరిగే ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి బీసీ కుల సంఘాల నాయకులు పార్టీల కచ్చిత ంగా బీసీ నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరు. కార్యక్ర మంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శులు కోడూరి పరుశురాం గౌడ్, రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.ఎస్ ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు పెంట శ్రీనివాస్, ఎడ్ల సురేం దర్, ప్రచార కార్యదర్శి కాయితోజు బ్రహ్మాచారి, బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి, వంగల రవి గోపాల్, సుధాగోని గణేష్ గౌడ్, బీసీ మహిళా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, ఎనుగుర్తి సరిత తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం

### -కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్

**సూర్య తిమ్మాపూర్**



2024- 25 వ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూడడం చాలా దుర్మార్గమని తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలను ప్రజలు ఎన్నుకున్నారని వారికి ఏం సమాధానం చెప్తారని బడ్జెట్ కేటాయించడం పై ఎందుకు మొండి చెయ్యి చూపారని ప్రజలు ఓట్లు వేయలేదా ముఖ్యమంత్రి మూడు సార్లు ప్రధానమంత్రి ని నిధుల గురించి కలవడం జరిగిందని, ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ కు బీహార్ కు పెద్దపీట వేశారని, తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపిందని, తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలు నరేంద్ర మోడీకి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే తమ మంత్రి పదవికి రాజీనామా చేయాలని తిమ్మాపురం మండలం కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డిమాండ్ చేస్తున్నమని తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య -చిగురుమామిడి**



మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన గోగురి మురహరి రెడ్డి తల్లి గోగురి పోచమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఒడిదల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకుర సంపత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, నాయకులు ముస్కుల సుధాకర్ రెడ్డి, ముస్కుల కృష్ణా రెడ్డి, ఒంటెల ఇంద్రసేన రెడ్డి, ముసాపురి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల జాతర

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ లోని రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ సంఘం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా యూత్ నాయకులు అమ్మవారిని దర్శించుకోవడం ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం వన మహోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ బోనాల జాతరలో సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఆది పెల్లి మహేష్ గౌడ్, గారి పెల్లి ప్రసాద్ గౌడ్, పోతుగంటి రా ము గౌడ్, సామల వేణుగోపాల్,అండగొని రామ గౌడ్, గో డాల లింగం గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్ , మోతుకూరి శ్రీనివాస్ గౌడ్, మూర్తి, రాజు ,సాయి కృష్ణ భరత్ ,కళ్యాణ్, సంఘ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,బిజెపి ప్రధాన కార్యదర్శి వడకాపురం గంగ స్వామి,పల్లికొండ నవీన్, ఆర్మూర్ రాహుల్,ఎనుగంటి రాజు,కంటే భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ ప్రస్తావన లేకపోవడం బాధాకరం

## -బడ్జెట్‌లో వేతన జీవులకు అన్యాయం

సూర్య జగిత్యాల



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ 2024-25 సంవత్సర బడ్జెట్ ను మంగళవారం లోక్ సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పాత పెన్షన్ గూర్చి ప్రస్తావన లేకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులను నిరాశపర్చిందని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానంలో మార్పులు తెస్తామని చెబుతూనే పాత పెన్షన్ విధానం పై పల్లెత్తుమాట బడ్జెట్లో లేకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ కలిగించిందని బడ్జెట్లో పాత పన్నుల విధానంలో ఎలాంటి మార్పు చేయకుండా, కొత్త పన్నుల విధానంలో మాత్రమే మార్పులు చేయడం వల్ల వేతన జీవులకు ఎలాంటి ఊరట కలగలేదని ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ సంబంధించి పాత విధానం కంటే కొత్త విధానంలో పన్ను ఎక్కువగా చెల్లించాల్సి రావడంతో ఉద్యోగులు పాత విధానానికే మొగ్గు చూపుతున్నారు ఈ దఫా అయినా పాత విధానంలో పన్నులు చెల్లించే వారికి రాయితీ ఇస్తారని అందరూ ఆశించారు కానీ, వారికి నిరాశనే మిగులుస్తూ మరోసారి కొత్త పన్నుల విధానానికే రాయితీలు ప్రకటించడం ఉద్యోగులను అన్యాయం చేయడమే అని విమర్శించారు. విద్యారంగానికి కేటాయింపులు బడ్జెట్లో 6 శాతం కేటాయించాల్సి ఉండగా, ప్రస్తుత బడ్జెట్లో 3.25 శాతం నిధులను మాత్రమే కేటాయించి ప్రభుత్వ విద్యారంగంకు ప్రాధాన్యత లేదన్నట్లు ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో నాలుగు కోట్లమందికి ఉద్యోగాలు కల్పిస్తామని గొప్పగా చెబుతున్న ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు సృష్టించిందో కనీస ప్రస్తావన కూడా చేయలేదన్నారు. ద్రవ్యోల్బణం నాలుగు శాతంకి తగ్గిందని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి చెప్పారని, కాని, దానికి అనుగుణంగా ధరలు తగ్గకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు ఉద్యోగ కల్పన, నైపుణ్యత, రంగాలకు ప్రాధాన్యత కలిగిన బడ్జెట్ గా ప్రస్తావిస్తూనే రంగాలకు ఎలాంటి రాయితీలు, సదుపాయాలు ప్రకటించలేదన్నారు.పాత పన్నుల విధానంలో ఏడు లక్షల వరకు ఎలాంటి పన్ను లేకుండా మినహాయింపచిచ్చే విధంగా పన్నుల స్లాబ్ విధానాన్ని సవరించాలని, కనీసం లక్ష రూపాయలు స్టాండర్డ్ డిటెక్షన్ గా మినహాయింపులు ఉండాలని మధ్యతరగతి ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చేవిధంగా ప్రభుత్వం తక్షణం పాతపెన్షన్ పునరుద్ధరించే దానిపై ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని

## వరద ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ -చెరువు మత్తడి పరిశీలన

సూర్య జగిత్యాల ప్రతినిధి



వర్షాలు తీవ్రంగా ఉండడం వలన వరద ప్రభావం పెరుగుతోందని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మోతే చెరువు నీటి మత్తడిని పరిశీలించి వరద ప్రభావం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. మోతే చెరువు మరమ్మత్తులకు మూడు కోట్ల రూపాయలు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. జిల్లాలో 452 మిల్లి మీటర్ల వర్షపాతం సాధారణంగా అయితే 380 శాతం వర్షం అయితే సాధారణంగా కంటే ఎక్కువ పడడం వల్ల వరద ప్రభావం ఉందని అన్నారు.మోతే చెరువుకు సంబంధించి 149 టీఎంసీల తక్కువ,సామర్థ్యం ఉందని ఇప్పటివరకు అయితే ఇబ్బంది ఏమి లేదని అన్నారు. అనంతరం, కండ్ల పెల్లి చెరువు కూడా పరిశీలించారు. నీటి మట్టం చెరువు యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా కు మరో 3 రోజుల వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో , ఆర్డీవో మధు సూధన్ , మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించడం అందరి బాధ్యత

సూర్య, రాయికల్



మొక్కలు నాటి వాటిని పెరిగేంతవరకు సంరక్షించడం అందరి బాధ్యత అని మున్సిపల్ కౌన్సిలర్ తురగా శ్రీధర్ రెడ్డి అన్నారు.పట్టణంలోని 4వ వార్డ్‌లో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తురగా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యం లో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,వార్డ్ ఆఫీసర్ పోచయ్య,ప్రత్యూష,హరీష్, ఆర్.పి.రిజ్వానా వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ సేవలను అభినందించిన అడ్లూరి

సూర్య ఎండపల్లి



గత కొన్ని ఏళ్లుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో చురుకైన కార్యకర్తగా జాతికి సేవలందిస్తున్న కార్యకర్తలను గుర్తించి ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సదస్సులో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, చేతుల మీదుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రావు చిత్రపటాలను ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్ కు బహుకరించగా, మంగళవారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, లింగంపల్లి లక్ష్మణ్ కు అందజేశారు .ఈ సందర్భంగా అట్లూరిలక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, జాతి ఉనికిని కాపాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న లక్ష్మన్ ను అభినందించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత సంఘం నాయకులు చిలుముల లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ శనిగారపు మల్లేశం, తో పాటు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన లక్ష్మణ్ కుమార్

సూర్య ధర్మపురి:



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి కొండ సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకూ పుష్పగుచ్చం అందజేశారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

సూర్య ధర్మపురి:



ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేపాల్‌కు చెందిన లోకేందర్ కూన్వర్ (60) తల్లి, తండ్రి ఇరువురూ చనిపోగా గత 3 సంవత్సరల మండలంలోని జైన గ్రామంలో ఒంటరిగా ఉంటూ గుర్కాగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి మద్యం సేవించే అలవాటు ఉంది. సోమవారం రాత్రి మద్యం సేవించి గ్రామం లో తిరుగుతూ తాగిన మైకంలో గ్రామంలో ని కాలువ ఒడ్డు పై నుండి నడుచుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశత్తు కాలువలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తమ్ముడు దిలీప్ సింగ్ కూన్వార్ పిర్యాదు మేరకు ఏఎస్ఐ సూర్య నారాయణ రాజు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## కొత్త పట్టదారురైతులు రైతు బీమాను నమోదు చేసుకోవాలి

సూర్య -కోరుట్ల



కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. మంగళవారంఐలాపూరు రైతు వేదిక లోమండల ఏ ఈ ఓ లు రైతులతో పాటు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, అనంతరం మండల వ్యవసాయ అధికారి రైతు లతో మాట్లాడుతూ రైతు భీమ 2024-25 సంవత్సరమునకు నమోదు కార్యక్రమం ప్రారంభం అయిందని 28 జూన్ 2024 లోపు రిజిస్ట్రేషన్ జరిగిన వ్యవసాయ భూమి 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన కొత్త పట్టదారులు రైతు భీమ కి నమోదు చేసుకోవాలని కోరారు.అర్హత కలిగిన కొత్త పట్టాదారులు అయిలాపూర్, సంగెం, మొహనరావుపేట మరియు పైడి మడుగు రైతు వేదికల్లో ఆగస్టు 1 లోగా రైతు భీమ దరఖాస్తులు చేసుకోవాలని ఏవో రైతులను కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

సూర్య జగిత్యాల



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం గౌరాపూర్ కు చెందిన బొంద్ల బాపు కూతురుఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన 24 మంది సభ్యులు గల హనుమాన్ ముదిరాజ్ సంఘము వారు రూ 5000 ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో భూతగడ్డ రాజం, భూతగడ్డ లక్ష్మినారాయణ, ఈర్ల సురేష్ పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

### -ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

సూర్య జగిత్యాల



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగని, ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లో అల్ఫోర్స్ ఇ-టెర్నో పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గా చిత్రపటానికి పూల మాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోసాల పండగ అత్యంత ప్రీతికరమైనదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి బోటులేకుండా కొనసాగించడం చాలా శుభపరిణానుమని పేర్కొన్నారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన “ఒ తల్లి మైసమ్మ, పోచమ్మ తెచ్చామమ్మ నీకు బోనం”, “బోనమే మా దైవం” నృత్యాలు అందరిని ఆకర్షించిపజేయగా, సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి లోదాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల దేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శిగా రమేష్ నియామకం

సూర్య- కోరుట్ల



భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శిగా కచురమేష్‌ను నియమించినట్లు ఓ బి సి కోరుట్ల పట్టణ అధ్యక్షుడు గంద్ర వెంకటేష్ తెలిపారు. ఇట్టి నియమకం తక్షణమే అమలులోకి వస్తుందని అన్నారు .ఓబీసీ సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వ విధానాలపై ఓబీసీ మోర్చా చేయి పోరాటంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# సింగరేణి అధికారులపైన హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి

## -కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం

## -బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 ప్రాజెక్టు లో జరిగిన ప్రమాదం పై సింగరేణి అధికారుల పైన హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. ఓసిపి-2 ప్రాజెక్టు ప్రమాదంలో చనిపోయిన గాదె విద్యాసాగర్, ఉప్పు వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి ప్రమాద విషయాలు తెలుసుకొని వాళ్ల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సింగరేణి అధికారుల వాళ్ళ ఈ ప్రమాదం జరిగిందని, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తప్ప కార్మికుల రక్షణ సంక్షేమాన్ని మర్చి



పోయారని, కార్మికుల ప్రమాదానికి సింగరేణి అధికారులు బాధ్యత వహించాలని వారిపైన వెంటనే హత్య నేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని, చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగం కల్పించాలని బీజేపీ పార్టీ తరఫున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఆయన వెంట పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ,ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్,చల్ల నారాయణరెడ్డి, గొట్టముక్కల సురేష్ రెడ్డి, మెరుగు హనుమంతు గౌడ్, క్యాతం వెంకటరమణ,పెద్దపల్లి రవీందర్, రామగిరి మండల పార్టీ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్,తీగల శ్రీధర్,తోట్ల రాజు, కందుల రమేష్,రసూరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపీ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం ఆశన్న పల్లి గ్రామానికి చెందిన మంద భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా స్థానిక నాయకులు మృతురాలు కుటుంబ పరిస్థితులను స్థానిక మాజీ సర్పంచ్ మందరమ వెంకన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి లకు వివరించారు. అందుకు స్పందించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ రూ 5 వేలు, చెన్నూరు ఎమ్మెల్యే మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి రూ 5 వేలు పంపించగా మంగళవారం బాధిత కుటుంబానికి స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎంపీ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందరమ వెంకన్న, కదురు మల్లారెడ్డి, మంద అన్వేష్, పెండ్లి రాజమల్లు, మంద రాజిరెడ్డి, మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాటూరి ఉపేందర్

**సూర్య-పెద్దపల్లి టౌన్**




మహనీయుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాటూరి ఉపేందర్ ను నియామకం చేశారు. మంగళవారం ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం నియామక పత్రం అందించారు. సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలను కలుపుకొని తమ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తెలియజేస్తూ బహుజనుల ఐక్యత కోసం, సమస్యల పట్ల స్పందిస్తున్నారని తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేయడంలో భాగంగా మాటూరి ఉపేందర్ ని నియమించినట్లు కైలాసం పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం సభ్యులకు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెర్కా రాజేశం, పట్టణ అధ్యక్షులు కండే కరుణాకర్, బెజ్జల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## షాక్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కనగర్తి గ్రామంలో ప్రమాదవశాత్తు షాక్ సర్క్యూట్తో ఏడేల్లి పద్మకు చెందిన ఇల్లు దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు వ్యవసాయ పనుల నిమిత్తం రోజువారీగా కూలి పనికి వెళ్లారు . మధ్యాహ్న సమయంలో ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో షాక్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా కాలిపోయింది . ఇంట్లో 1,20,000 నగదు, పిల్లల చదువులకు చెందిన సర్టిఫికెట్లు , వంట సామాను, బట్టలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలు చల్లార్చారు.సంఘటన స్థలాన్ని ఎంపీఓ సుదర్శన్,ఎంపీటీసీ శంకర్ పరిశీలించారు.

## బాధిత కుటుంబాలకు...పుట్ట మధు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రెడ్డి అభిలాష్, కిష్టంపల్లెకు చెందిన గుంజపడుగు నర్సయ్యలు ఇటీవల మరణించగా మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సదరు బాధిత కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బీ. ఆర్. ఎస్ యూత్ నాయకులు మార్త సుధాకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మాజీ సర్పంచ్ నీలం సరిత బీ. ఆర్. ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, రెడ్డి రాజనర్సు, వరాల ఎల్లయ్య, తోడేటి మహేందర్, ఆకుల బాపు, ఆకుల రాయమల్లు, కూసన మల్లయ్య, కూసన శంకర్, తోట రాజ్ కుమార్, సాన సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరిగ్గా పంపిణీ చేయకపోతే కఠిన చర్యలు

**-డిప్యూటీ తహసీల్దార్ మానస**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని చౌక ధరల దుకాణాలలో రేషన్ బియ్యము సరిగ్గా పంపిణీ చేయకపోతే కఠిన చర్యలు తప్పవని నూతన డిప్యూటీ తహసిల్దార్ రుద్రంబట్ల మానస అన్నారు. రామగిరి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బోర్కరి. రాంచందర్ రావు ఆదేశాలతో మంగళవారం డీలర్లతో నాయబ్ తహశీల్దార్ మానస సమావేశం నిర్వహించారు. గ్రామాలలో బియ్యం సక్రమంగా పంపిణీ చేయుటకు తగు సూచనలు చేసారు. పంపిణీ లో ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. బియ్యం పంపిణీలో నిర్లక్ష్యము వహించిన వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. అన్ని గ్రామాల డీలర్లతో సమస్యలపై ఆమె చర్చించారు ప్రజా పంపిణీలో భాగస్వాములు కావాలే తప్ప, ఇతర చర్యలకు పాల్పడవద్దని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కే.మహేష్ బాబు, రెవెళ్లి.నిహారిక,చౌక ధరల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## కార్యదర్శిని సన్మానించిన మాజీ సర్పంచ్ చిరంజీవి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకం పల్లి గ్రామ కార్యదర్శి యూసిన్‌ను గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల చిరంజీవి గ్రామస్తులతో కలిసి మంగళవారం శాలువాతో సన్మానించారు. ఇటీవల కార్యదర్శుల బదిలీలలో భాగంగా గ్రామ నూతన పంచాయితీ కార్యదర్శులు బాధ్యతలు చేపట్టిన యూసిన్ ను గ్రామపంచాయతీ ఆవరణలో సన్మానించినట్లు మాజీ సర్పంచ్ ఆకుల చిరంజీవి తెలిపారు. ఆయన వెంట రాజేందర్, రాజు ,రవి ,శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుర్హాన్ మియాపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనీ తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా,పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం తదితర వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ లో ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బుర్హాన్ మియాపేట గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొన్న తండ్రి, నేడు తల్లినీ కోల్పోయి అనాథలైన చిన్నారులు

**-దాతలు సహకరించాలని వేడుకోలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గత ఆరు నెలల క్రితం తండ్రి, నేడు తల్లినీ కోల్పోయి చిన్నారులు అనాథలైన విషాదకరం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆశన్న పల్లె గ్రామంలో చోటు చేసుకుంది. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన మంద అభిలాష్, మంద మనిషా చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మంద రమ వెంకన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎంపీ రూపాయలు ఐదువేలు, చెన్నూరి ఎమ్మెల్యే గడ్డ వివేక్ వెంకటస్వామి ఐదువేల ఆర్థిక సాయం అందించినట్లు మంద వెంకన్న తెలిపారు. ఉండడానికి ఇల్లు లేని కడు నిరుపేద కుటుంబానికి చెందిన అనాథలైన మంద అభిలాష్ ,మంద మనీషా తండ్రి మంద అయిలయ్య గత ఆరు నెలల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు. ఇటీవల మృతుడు ఐలయ్య భార్య మంద భాగ్య అనారోగ్యంతో మృతి చెందింది. ఆరు నెలల కాలంలోనే భార్య భర్తలు మృతి చెందడంతో పిల్లలకు పోషణ ఇబ్బందిగా మారింది. మంద అభిలాష్ ఎనిమిదవ తరగతి, మంద మనీషా ఐదవ తరగతి చదువుతున్నారు. ఈ చిన్నారులకు ఉండడానికి కూడా సరియైన ఇల్లు లేదు. గుంట భూమి లేక కూలి నాలి చేసి పోషించే తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందడంతో పిల్లలు చిన్న వారు కావడంతో వారికి ఉండడానికి సరైన ఇల్లు లేకుండా వారికి తినడానికి ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇద్దరికీ చదువుకోవాలని ఆకాంక్ష ఉన్న చదువుకునేందుకు స్తోమత లేక వారిద్దరు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రులు కోల్పోయి అనాథలైన చిన్నారులను ఆదుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డ వివేక్ వెంకటస్వామి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి రోడ్డున పడ్డ ఈ నిరుపేద అనాథ పిల్లలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కార్యదర్శికి శుభాకాంక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్ద బోంకూర్ గ్రామానికి నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పుట్ట శ్రీనివాస్‌ను సాదరంగా ఆహ్వానించి శాలువతో సత్కరించి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్, నిమ్మల నరేష్ గౌడ్, కలవేన రవి ముదిరాజ్, కల్వల తిరుపతి గౌడ్, దేవరకొండ జగన్, కారుపాకల తిరుపతి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# అధికారులకు కలెక్టర్ పర్యటన దడ దడ

## - ఆకస్మికంగా తనిఖీ చేయాలి.....మండల ప్రజలు

**సూర్య జూలపల్లి**

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రభుత్వ శాఖలకు విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహిస్తూ,విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై సస్పెన్స్ ఆర్డర్స్ జారీ చేస్తూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు.ఆయనే ఇటీవల జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన కోయ శ్రీహర్ష మంగళవారం జూలపల్లి మండలంలో పర్యటించి పలు శాఖలను తనిఖీ చేస్తారని మండల అధికారులు, ఉద్యోగులు ఎన్నడూ లేని విధంగా అప్రమత్తమై నిర్దేశిత సమయాన్ని కంటే ముందుగానే విధులకు హాజరు కావడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని వదిలి పెట్టేది లేదని ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని,సమయపాలన పాటించాలని లేదంటే సస్పెన్షన్లు తప్పవని మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, ఉద్యోగులకు పుట్టింది. ఉదయమే గ్రామాల్లో అధికారులు పారిశుద్ధ పనులు హడావిడిగా చేయిస్తూ వీధుల్లో గుంతల్లో నిలిచిన నీటిలో బ్లీచింగ్ పౌడర్ చెల్లించి,చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచారు.అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచారు. కలెక్టర్ వస్తాడని తనిఖీలు చేస్తాడని గుబులు పుట్టి విధులు నిర్వహిస్తున్న అధికారుల తీరుతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రతిరోజు మండలంలోని ఉద్యోగులు ఇలాగే విధులు నిర్వహించేలా జిల్లా కలెక్టర్ మండలాధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని



అప్పుడే అధికారుల పనితీరు తెలుస్తుందని మండల ప్రజలు కోరుచున్నారు. మంగళవారం ఉదయం మండలంలోని పలు శాఖలను తనిఖీ చేయడానికి వస్తున్నారని జిల్లా అధికారులు సమాచారం అందించడంతో మండలాధికారులు ఉద్యోగులను అప్రమత్తం చేసి కలెక్టర్ రాకకై ఎదురు చూశారు.ఎలిగేడు మండలంలో పర్యటించిన అనంతరం జూలపల్లి మండలంలో పర్యటిస్తారని సమాచారం కానీ ఆయన ఎలిగేడు మండలంలో పర్యటించి అక్కడి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జూలపల్లి మండలానికి రాకుండానే తిరిగి జిల్లా కేంద్రానికి వెళ్లిపోయారని సమాచారం అందడంతో మండలంలో ఎప్పుడు పర్యటిస్తాడోనని అధికారులకు,ఉద్యోగులకు తిరిగి గుబులు మొదలైంది.

## ఊషన్నపల్లిలో టిఎల్ఎం ప్రదర్శన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) ను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అట్టముక్కలపై అక్షరాలు ఉన్న టిఎల్ఎంతో పిల్లల చేత అక్షరాలను గుర్తింపజేశారు. అక్షరాలతో పిల్లల చేత పదాలను తయారు చేయించారు. ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ టిఎల్ఎంతో ఇంగ్లీష్ పదాలను కలుపుతూ పిల్లల చేత వాక్యాలను చెప్పించారు. పాఠశాల సందర్శనకు వచ్చిన సీఆర్పీ కుంట కుమారస్వామి వీరిద్దరి బోధనాంశాలను వీడియో తీసుకున్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి ఉపాధ్యాయులు ఇద్దరినీ అభినందించారు. శిక్షా సప్తహ మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా ఇద్దరు ఉపాధ్యాయులు టిఎల్ఎం ప్రదర్శన చేశారు. అనంతరం వారు తయారు చేసిన టీఎల్ఎంతో పిల్లలకు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్, సీఆర్పీ కుంట కుమారస్వామి, పలువురు పాల్గొన్నారు.

## పెన్షనర్లను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్.

### -టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల**



పార్లమెంట్ లో మంగళవారం ప్రవేశ పెట్టిన కేంద్రబడ్జెట్ పెన్షనర్లను తీవ్రంగా నిరాశపర్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు.తమ అసోసియేషన్ గత 8 ఏళ్ళుగా ఉద్యమాలు చేస్తూ పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కేంద్ర ప్రభుత్వంను కోరామన్నారు.ప్రతి ఏటా పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లకు రాష్ట్ర వ్యాప్తంగా తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులపై వినతులు పంపామన్నారు. ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరికాదన్నారు. కనీసం పరిమితిని సైతం ఉద్యోగులకు,పెన్షనర్లకు పెంచక పోవడం శోచనీయమన్నారు. పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేసేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా మా అసోసియేషన్ తరపున ఉద్యమాలు కొనసాగుతాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు డిందిగాల విఠ్ఠల్,కే.సత్యనారాయణ,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారులకు ఆత్మీయ సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ సెంటినరీ కాలనీ లోని జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.గురువయ్య, కార్పోరేట్ ఎన్విరాన్మెంట్ జనరల్ మేనేజర్ జె.వి.ఎల్.గణపతి లను ఆర్.జి-3 ఏరియా ఇంచార్జీ జి.ఎం. ఎన్.రాధాకృష్ణ ఏరియాలోని వివిధ గనులు విభాగధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.గురువయ్య సింగరేణి సంస్థలో సుమారు 42 సంవత్సరాల పాటు, జె.వి.ఎల్ గణపతి సుమారు 40 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గని విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. గురువయ్య గారు ఇదివరకు ఎప్పుడూ లేని విధంగా భద్రతా విభాగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. అదేవిధంగా గణపతి గారు వివిధ గనులకు సంబంధించి కేంద్ర పర్యావరణ విభాగం నుండి రావాల్సిన అనుమతులు తీసుకురావడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.జీ -2 ఏరియా జీ.ఎం ఎల్.వి.సూర్య నారాయణ, రామగుండం రీజియన్ సేఫ్టీ జి.ఎం. కె.హెచ్.ఎన్.గుప్తా, రెస్క్యూ విభాగం జీ.ఎం కె.శ్రీనివాస రెడ్డి, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్వోటుజీఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు కె.రాజేందర్, ఎన్.రమేష్, మధుసూదన్, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, అధికారులు కె.చంద్ర శేఖర్, బి.కర్ణ,రాజా రెడ్డి, ముప్పిడి రవీందర్ రెడ్డి, కాశీ విశ్వేశ్వర రావు, కె.ఐలయ్య, ఈ.లక్ష్మి నారాయణ ,బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర ప్రసాద్, రాజేశ్వరీ తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన మంజూరుకై వినతి పత్రం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన విజేత స్పోర్ట్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్బీ సభ్యులు గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు చేయాలని కోరుతూ వడ్డే లింగాపూర్ క్లస్టర్ వైద్యులు కస్తూరి సతీష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో 3500 పైగా జనాభా ఉందని,వృద్ధులు,రైతులు,కార్మికులు ఎక్కువగా షుగర్,ఆస్తమా,బిపి వంటి వ్యాధులతో బాధపడుతున్నారు అని,సరైన రవాణా సౌకర్యాలు లేవనీ,అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రాథమిక పాఠశాలకి,హైస్కూల్ కి విద్యార్థిని విద్యార్థులు వస్తున్నారని దీనిని గుర్తించి గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు చేసినట్లయితే గ్రామ ప్రజలకు మరింత సౌకర్యమైన వైద్య సేవలు అందుతాయని అన్నారు.కావున భూపతిపూర్ గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని, వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కస్తూరి సతీష్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సోమ రమేష్ రెడ్డి,మామిడాల నాగరాజు,గుండోజీ నరేష్,చిట్టెటి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

**సూర్య-పెద్దపల్లి టౌన్**



లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గర ఉన్న అమర్ చంద్ కల్యాణమంటపం లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిభిరం విజయవంతం అయిం ది. రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సహకారంతో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరంలో 140 మంది కి పైగా హాజరైనారు. వైద్య బృందం కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించిన 85 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించి వారిలో నుండి మొదటి బ్యాచ్ లో 44 మందిని బస్సులో రేకుర్తి తరలించనైనది, త్వరలో మిగిలిన 41 మందిని రెండవ బ్యాచ్ గా రేకుర్తి కంటి హాస్పిటల్ కు పంపించి వారికి ఆపరేషన్ చేయించబడును. ఉచిత నేత్ర వైద్య శిభిరానికి హాజరైనా 140 మందికి మరియు వారితో వచ్చిన సహాయకులకు మధ్యాహ్నం ఉచితంగా భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. అలాగే పెద్దపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లోని అధిక వర్షాలకు నిరాశ్రయులు అయినా 25 మందికి లయన్ వేల్పుల ప్రశాంతి ఆర్థిక సహాయం తో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు లో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు వేల్పుల రమేశ్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ లయన్ మీసాల సత్యనారాయణ, రిజియన్ చైర్మన్ వేల్పూరి సంపత్ రావు, మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ మహేందర్ రావు, లయన్ దొమ్మటి కనకయ్య, విమెన్ %డ% చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ బాధ్యులు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురితో కమిటీ వేసుకోండి... మంథని ఆర్డీఓ సూచన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి లద్నాపూర్ భూనిర్వాసి తులు ఐదుగురితో ఒక కమిటీ వేసుకోవాలని మంథని ఆర్డిఓ హనుమానాయక్ సూచించారు. మంగళవారం రామగిరి రెవెన్యూ కార్యాలయంలో లద్నాపూర్ భూనిరా వ్రసితలతో ఆయన సమావే శమ య్యారు. లద్నాపూర్ గ్రామంలో సింగరేణి వారు సేకరిస్తున్న భూములలో గృహాలు కోల్పోతున్న వారికి ప్రయోజనాలు వర్తింపజేయుటకు లద్నాపూర్ భూ నిర్వాసితులతో చర్చలు జరిపారు. గృహాలు కోల్పోతున్న వారు (5) గురు కమిటీ గా ఏర్పాటు చేసుకొని వస్తే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి చర్చలు జరుపుటకు వీలుగా ఉంటుందని సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బొర్కారి రామచంద్రరావు, డిప్యూటీ తాసిల్దార్ రుద్రంపట్ల మానస, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ కలవేన ఐలయ్య యాదవ్,డిప్యూటీ మేనేజర్ కోల.శ్రీనివాస్ గౌడ్, ఆర్.ఐ లు కె.మహేష్,రెవెల్లి నిహారిక, కార్యాలయ సిబ్బంది, సింగరేణి అధికారులు, లద్నాపూర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## వేతన జీవులకు మళ్లీ నిరాశేనా

### - తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ

**సూర్య జగిత్యాల**



వేతన జీవులకు నూతన బడ్జెట్లో కొంత ఊరట ఇచ్చినట్లుగా చూపినప్పటికీ ముఖ్యంగా వేతన జీవులు పొదుపు చేసుకునే మార్గాలను పన్ను రూపంలో మరొక్కసారి కేంద్ర ప్రభుత్వం భారం పెంచి పొదుపు మంత్రాన్ని విస్మరించేలా వేతన జీవులకు నిరాశ మిగిల్చిందని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యక్ష పన్నులు కొత్త రెస్యూమ్ లో స్వల్ప ఊరటను ఇస్తూ స్టాండర్డ్ డిడక్షన్స్ 75 వేలకు పెంచడం మినహా 80 సి మినహాయింపులు లేకపోవడం హౌసింగ్ లోన్ వంటివి కూడా నూతన రెస్యూమ్ లో చూపకపోవడం ఉద్యోగులకు నిరాశ మిగిల్చిందన్నారు. వేతన జీవులు ముఖ్యంగా పొదుపు చేసుకునే వారు మ్యూచువల్ ఫండ్, స్టాక్ మార్కెట్ , ఫిక్సిడ్ డిపాజిట్ లలో వచ్చిన లాభాలపై పన్ను భారాన్ని పెంచి ప్రత్యక్ష పన్ను భారాన్ని మరింత పెంచినట్లుగా ప్రస్ఫుటంగా కనబడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వేతన జీవుల ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేయడానికి పన్ను భారాన్ని తగ్గించాలని, నూతన రెస్యూమ్ లో కూడా హౌసింగ్ లోన్ సెక్షన్ 80 సి, 80డి నిబంధనలకు వర్తింపజేయాలని టిఆర్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ డిమాండ్ చేశారు.



ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 24 జూలై 2024


# సీజనల్ వ్యాధులతో... జరభద్రం....!

## -సీజనల్ వ్యాధులపై అప్రమత్తతే ఆయుధం.. - మండల వైద్యాధికారి డాక్టర్. వేణుగోపాల్ రెడ్డి..

**సూర్య గంభీరావుపేట**

వర్షాకాలం ప్రారంభమయిందంటే అంటు వ్యాధుల సీజన్ వచ్చినట్టే. పైగా వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా ముసురు వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు మరింత త్వరగా వ్యాపించే అవకాశాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోజువారి ఓపి పేరుగుతుండగా వారిలో సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న వారి సంఖ్య కూడా పెరుగుతున్నట్టు రికార్డులు పేర్కొంటున్నాయి.

### - అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పరిశుభ్రత పాటించాలి..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తతె ఆయుధమని 'సూర్య 'తో గంభీరావుపేట మండల పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు అయన మాటల్లోనే..... వర్షాకాలం ప్రారంభమయ్యే జూలై నుంచి మూడు నెలల




పాటు సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశాలుంటాయి. నిల్వ, కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్రత, దోమలు, ఈగలు, కిటకాలు, పందులు తదితర జంతువుల ద్వారా సీజనల్ వ్యాధులు ప్రభలుతాయి. టైఫాయిడ్, కలరా, చికెన్ గుణ్యా, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, జ్వరం, పైలేరియా, విరోచనాలు, తదితర అంటు వ్యాధులు వ్యాపిస్తాయి.రోడ్లపై విక్రయించే పానీ పూరిని తినవద్దని,బహిరంగ మల మూత్ర విసర్జనతో కూడా అంటు వ్యాధులు ప్రభలుతాయి. అంటువ్యాధులకు అవకాశం ఉన్న పదార్థాలు ద్రవలపై వాలిన కిటకాల ద్వారా వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అలాగే వ్యక్తిగత పరిసరాల అపరిశుభ్రత అంటువ్యాధుల వ్యాప్తికి కారణమవుతుంది.వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలి. శ్వాసకోశ వ్యాధులు అస్తమ క్షయ అలర్జీ ఉన్నచో చల్లటి వాతావరణంలో బయటకి రావద్దు. జ్వరం దగ్గు జలుబు అలర్జీ లక్షణాలు ఉన్నచో వెంటనే వైద్యులను సంప్రదించాలి. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిబ్బంది ప్రతి మంగళవారం శుక్రవారం రోజులలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. మండలంలోని



అన్ని ఉప ఆరోగ్య కేంద్రాలలో మందులు పరీక్షలు అందుబాటులో ఉన్నాయని గంభీరావుపేట మండల (లింగన్నపేట ) వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి "సూర్య" కి వివరించారు.

# వస్త్ర పరిశ్రమను కాపాడండి...నేతన్నకు చేయూత నివ్వండి

## -మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు

**సూర్య సిరిసిల్ల టౌన్**

వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి .రెండో రోజు దీక్షలో వంట వార్పు చేపట్టి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుండి గట్టెక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగాయి.రెండవ రోజు నిరాహార దీక్షలలో యేల్దండి దేవదాస్,గాజుల నారాయణ, ఏనుగుల ఎల్లయ్య,సిరిసిల్ల రవి,ఎక్కలదేవి జగదీష్, శ్రీగాద మైసయ్య,చేరాల అశోక్,కోడం అశోక్,బండారి అశోక్,మ్యాన సత్యనారాయణ కూర్చున్నారు.ఈ దీక్షలకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కురపాటి రమేష్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా చెరుపెల్లి సీతారాములు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ గత తొమ్మిది మాసాల నుంచి సంక్షోభంలో కూరుకపోయి కార్మికులకు,అసాములకు వస్త్ర



పరిశ్రమ మీద ఆధారపడ్డ వాళ్ళందరికీ ఉపాధి కోల్పోయారు. ఇప్పటికే పదిమంది కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం రిగిందన్నారు.ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని కానీ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని సిరిసిల్ల నేతన్నలు ఏం పాపం చేశారన్నారు. గత ప్రభుత్వ పథకాలన్నీ కాంగ్రెస్ పార్టీ ఇంకా రెట్టింపు చేసి అమలు చేస్తున్నారు. సిరిసిల్లకు సంబంధించిన అన్ని పథకాలను తొలగించి నేతన్నలను ఇబ్బందులు పెడుతున్నదని ఈ కక్ష సాధింపు చర్య ప్రభుత్వం మానుకోవాలని 26 తారీకు లోపు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించి నటువంటి కరెంటు సమస్య సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు పెను శాపంగా మారిందని 10 హెచ్పి ల వరకు ఉచిత కరెంటు ఇచ్చి ఆ తర్వాత వాటికి నాలుగో కేటగిరి కింద 50 శాతం సబ్సిడీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కొనసాగించి నటువంటి సంక్షేమ పథకాలన్నీ కొనసాగించాలని వర్కర్ టు ఓనర్ పథకం వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలన్నారు.కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం కూడా ఈ సంక్షోబానికి బాధ్యత వహించాలన్నారు.వస్త్ర పరిశ్రమకు విధించినటువంటి జీఎస్టీ రద్దు చేయాలని,సిరిసిల్ల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బండి సంజయ్ పరిష్కరించాలన్నారు.ఇక్కడ వారికి ఉపాధి కల్పించే విధంగా కేంద్రం నుంచి ఆర్డర్లు తీసుకురావాలని అసెంబ్లీ సమావేశంలో సిరిసిల్ల ఎమ్మెల్యే తారకరామారావు మాట్లాడి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లవలసిన బాధ్యత ఆయనపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మూషం రమేష్,పంతం రవి,తాటిపాముల దామోదర్, ఆడేపు భాస్కర్,మండల సత్యం, కుమ్మరి కుంట కిషన్,గోనె పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ బకాయిలను ఆగస్టు 5వ తేదీ లోపు విడుదల చేయకపోతే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి స్తామని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు,ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విద్యా సంవత్సరం మొదలై రెండు నెలల గడుస్తున్న ఇంత వరకు విద్యార్థుల సమస్యలపై,విద్య వ్యవస్థ పైన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకర మని అధికారంలోకి రాకముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాల యాపన చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో కళాశాల



యజమాన్యాలు ఇష్టం వచ్చిన పద్ధతిలో వ్యవహరిస్తున్నారని,దీనివలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించా లని డిమాండ్ చేశారు.ఈ అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులకు బడ్జెట్ లో 30% నిధులను కేటాయిం చాలని కోరారు.లేనిపక్షంలో ఆగస్టు 5వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయకపోతే జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడి స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,కొడం వెంకటేష్,రుద్రవేణి సుజిత్,సాయి,శ్రీనివాస్,సాయి, హర్షిత్,సంపత్,సిద్ధార్థ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురాల మోహనా చారికి ఉత్తమ సేవ పురస్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 50 సంవత్సరాలకు పైగా అర్చక సేవలను అందించిన చిగురాల మోహనా చారికి ఉత్తమ సేవ పురస్కారం అందింది.తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం హైదరాబాద్ ప్రతి సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించగా రాష్ట్ర వ్యాప్తంగా అర్చకుల కుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సిరిసిల్ల వెంకటేశ్వర ఆలయంలో ఐదు దశాబ్దాలుగా అర్చకుడిగా,రెండు పర్యాయములు ధర్మకర్తగా సేవలందించిన మోహనా చారి ఇటీవల పదవి విరమణ పొందిన ఆయనను విధి నిర్వహణలో సేవా నేరతిని కీర్తిస్తూ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రమణాచారి,వేణుగోపాలాచారి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోండి

### -మండల వ్యవసాయ అధికారి వెంకటేష్

**సూర్య గంభీరావుపేట**



రైతు బీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని గంభీరావుపేట మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు 2024 సంవత్సరం బీమా కోసం 2024జూన్ 28 తేదీ వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాసుబుక్కుల రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రైతు బీమా పథకానికి 18 నుండి 59 సంవత్సరముల వయసు వారే అర్హులు. కావలసిన పత్రాలు,దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్తకం, పట్టాదారు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, దరఖాస్తులు సమర్పించవలసిన ఆఖరి తేదీ 05-08-2024లోపు దరఖాస్తు చేసుకోవాలని, అంతకుముందు అప్లై చేసుకున్న రైతులు ఏదైనా తప్పులు ఉంటే, నామిని పేరు మార్చాలి అనుకున్న వారు కూడా తేదీ 30-07-2024 లోపు దరఖాస్తులను క్లస్టర్ ఏఈఓ లకు ఇవ్వాలని పేర్కొన్నారు.

## నిరుపేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్

**సూర్య కోనరావుపేట**



నిరుపేద ప్రజలకు సిఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య అన్నారు.కోనరావుపేట మండలంలోని సుద్దాల, శివంగలపల్లె, నాగారం గ్రామాలకు చెందిన పుట్ట రాజిరెడ్డి,శివంగల నర్సయ్య,ఆలకుంట్ల రాములు ,దొబ్బల రత్నమ్మ లు అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఆర్థిక భరోసాగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి సిఎం సహాయ నిధి ద్వారా సుమారు 2 లక్షల విలువైన 5 చెక్కులను మంజూరు చేయించగా, స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు మంగళవారం చెక్కులను అందజేశారు. ఇట్టి చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ లకు లబ్ధిదారులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కచ్చకాయల బాల్ రెడ్డి, రాములు,నాయకులు నాగభూషణం,భాస్కర్ రావు, సంజీవు,బుర్ర రమేష్ గౌడ్,ఎర్రవెల్లి విజయ్, రాములు, నాగరాజు,ప్రశాంత్ ,బుచ్చిరాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చీడపీడల నివారణకు రైతులకు అవగాహన

### - జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**సూర్య కోనరావుపేట**



ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా పత్తి పంటలో చీడపీడల యాజమాన్యం అనే అంశంపై హైదరాబాదు నుండి శాస్త్రవేత్తలు శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. చీడపీడల నివారణకు అవలంబించే పద్ధతులను తెలియజేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. పంట రుణ మాఫీ గ్రీవెన్స్ పైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని వెంకటరామమ్మ, ఏఈవోలు,నరేష్ హేమాజీ,పద్మ, రైతులు, ఫర్టిలైజర్ షాప్ యజమానులు పాల్గొన్నారు.




# బడ్జెట్ పదనిసలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారి కేంద్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టారు... ఇందులో తెలంగాణకు కేటాయింపులపై పలువురి అభిప్రాయాలు “సూర్య దిన పత్రికలో”....

## అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత

**- బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు**



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చింది. వ్యవసాయ రంగానికి 1.53 లక్షల కోట్లు కేటాయింపు, ఉత్పాదకత, ప్రకృతి వ్యవసాయ పెంపు. సూక్ష్మ, మధ్యతరగతి పరిశ్రమల (MSME) క్రెడిట్ గ్యారెంటీ పథకం, ఉద్యోగస్తులకు, ఆదాయ వర్గాల వారి లాభానికై వార్షిక ఆదాయం స్లాబుల పెంపు, పేదలకు మూడు కోట్ల ఇల్లు ఆవాస్ యోజన కింద నిర్మాణం, ముద్ర లోన్ ను రూ.20 లక్షలకు పెంపు, గ్రామీణ అభివృద్ధికి 2.66 లక్షల కోట్ల కేటాయింపు, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధికి రూపాయలు 1.48 లక్షల కోట్ల కేటాయింపు, యువత ఇంటర్న్షిప్ కు నిధుల కేటాయింపు, వర్కింగ్ ఉమెన్స్ కు హాస్టల్ ఏర్పాటు లాంటి చర్యలతో దేశం అభివృద్ధి వేగం పెరగనుంది అలాగే పేద, మధ్యతరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత నిచ్చిన బడ్జెట్.

## తెలంగాణ రాష్ట్రానికి మొండి చెయ్యి..



పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే పూర్తిగా తెలంగాణ రాష్ట్రానికి మొండి చెయ్యి చూపిందని,కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తుంటే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఉత్సవ విగ్రహాల్లాగా చూస్తూ ఉండిపోయారే తప్ప వారు ఏమీ మాట్లాడకపోవడం సిగ్గుచేటని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు.బడ్జెట్ నిధుల కేటాయింపులు చూస్తుంటే ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీల అమలుకు కేంద్రం చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని,ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే అధిక నిధులు కేటాయించడం చూస్తుంటే తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నట్లు కనిపిస్తుందని, విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గాని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించిన ఊసే లేదని, తెలంగాణ రాష్ట్రంలో కొత్త రైల్వే లైనులకు నిధుల కేటాయింపు లేదని, కరీంనగర్ కు ఐఐఐ టి మంజూరు పై మళ్ళీ కేంద్రం నిర్లక్ష్యం వహించిందని అన్నారు.

**సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

## దేశ ప్రజల కష్టాన్ని, బాధలను తీర్చే బడ్జెట్ కాదు



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం రోజున 2024-25సంవత్సరానికి గాను పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను, వ్యవసాయ కార్మికులను, గ్రామీణ పేదలను, రైతులను, అసంఘటిత కార్మికులను, మధ్యతరగతి వర్గాలను, నిరాశపరిచిందని విదేశీ పెట్టుబడుదారులకు, కార్పొరేట్లను సంతృప్తిపరిచే బడ్జెట్ గా ఉందని, దేశ ప్రజల కష్టాన్ని, బాధలను తీర్చే బడ్జెట్ కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీల ఊసే లేదని ముఖ్యంగా కరీంనగర్ జిల్లాకు మొండి చేయి చూపారన్నారు. ట్రిబుల్ ఐటీ ఊసే లేదన్నారు. జిల్లాలో పేరుకుపోయిన పెండింగ్ రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు లేవని, కొత్త ప్రాజెక్టులు ఏమీ ప్రతిపాదించలేదని, జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి ఎక్కాల్సిన రైలు జీవిత కాలం లేటు అనే చందంగా అనేక ఎక్స్ప్రెస్ రైళ్లు ఆగకుండా వెళ్తున్నాయని అనేక ఎక్స్ప్రెస్ ను హాల్టింగ్ పెడితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేదన్నారు. జిల్లాకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైనారన్నారు.

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

## కేంద్ర మంత్రులు తెలంగాణకు ఒరగబెట్టింది ఏమీ లేదు



తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఎనిమిది మంది బిజెపి ఎంపీలు తెలంగాణ నుండి ఉన్నప్పటికీ తెలంగాణకు వారు ఒరగబెట్టింది ఏమీ లేదు ఫర్టిలైజర్స్ ,పురుగుల మందుల వాడే నైట్రోజన్ పైన కష్టం డ్యూటీ పెంచి రైతులు ఉపయోగించే ఎరువులు ధరలు పెరిగేటట్టు చేశారు. ఎన్డీఏ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి అలాగే ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో మాత్రమే బడ్జెట్ పెంచడం జరిగింది. బడ్జెట్ తెలంగాణ ప్రజలకు నిరాశ మిగిల్చింది

**గడ్డం విలాసరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా**

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే దిశగా కేటాయింపులు



పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే దిశగా కేటాయింపులు జరిగాయని భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బి కె యం యు) రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలను ఆదుకోవడంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని ఇలాంటి పథకాలకు అరకొరగ కేవలం 88 వేల కోట్ల నిధులను కేటాయించిందని ఇలా చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించడం సాధ్యం కాదని, ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరదని అన్నారు.

**బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

## తెలంగాణ ప్రస్తావన లేకపోవడం అవమానకరం



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారమన్ 48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ ఉత్తరాది రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పెద్దపీట వేశారు.కేంద్ర ప్రభుత్వం పదకొండవ సారి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఉందా లేద అనే అనుమానం ఇక్కడి ప్రజలకు కలుగుతుంది. గతంలో కేసీఆర్ గారు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరచిన హామీలను అమలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చెయ్యాలని అనేకసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం ఇక్కడి ప్రజలకు తెలియనిది కాదు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడేబాయి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇద్దరు కలిసి ఇక్కడి ప్రజలకు గాలికి వదిలేశారు. ఇక్కడి నుండి పదహారు స్థానాలు గెలిచిన బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల కోసం బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడ సాధించాలేక పోయారు.

**- గుంజపడుగు హరిప్రసాద్ బిఆర్ఎస్ నాయకులు**

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- గర్భిణీ మహిళ ఆరోగ్యాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన, ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి , ప్రజలకు అందిస్తున్న వివిధ వైద్య సేవలపై ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గర్భిణీ మహిళను గుర్తించి 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళ ఆరోగ్యాన్ని వైద్య శాఖ తరపున పక్కాగా ట్రాక్ చేయాలని, రెగ్యులర్ గా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన మందులు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు టీకాలు సకాలంలో అందించాలని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే సిబ్బందితో సమానం చేసుకుంటూ పి.హెచ్.సి పరిధిలో పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లల ఎదుగుదల పరిశీలించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పీ.హెచ్.సి పరిధిలో ఎన్.సి.డి సర్వే గురించి తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన మేర బీపీ షుగర్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని, బీపీ, షుగర్ రోగులకు రెగ్యులర్ గా మందులు అందించి వారిని ఫాలో అప్ చేయాలని అన్నారు. అనంతరం ఎలిగేడులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధులు సంబంధిత రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో పి.హెచ్.సి వైద్య అధికారి నెక్సీ క్రిస్టియానా, ఏఎన్ఎం లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ సెంటర్లో అక్రమాలెన్నో.....!

**- కేటాయించిన స్థలం కంటే ఎక్కువ వాడకం - పార్కింగ్ లో నిలిపిన వాహనాలకు రక్షణ కరువు**

**- ఆందోళనలో వినియోగదారులు - చోద్యం చూస్తున్న అధికారులు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ పార్కింగ్ సెంటర్ అక్రమాలకు నిలయంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వినియోగదారుల నుండి జీఎస్టీ పేరుతో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపించిన నేపథ్యంలో పార్కింగ్ సెంటర్లో ఇంకా అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పార్కింగ్ సెంటర్ కు అధికారులు కేటాయించిన స్థలం కంటే ఎక్కువ స్థలాన్ని పార్కింగ్ గుత్తేదారు వినియోగిస్తూ ఇందుకోసం ఎలాంటి రుసుము చెల్లించడం లేదని సమాచారం. కాగా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలం బయట కూడా వాహనాలను పార్కింగ్ చేయిస్తూ వారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే ఈ వాహనాలు వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలకు ఎలాంటి రక్షణ లేకుండా డబ్బులు మాత్రం ఏ మాత్రం తగ్గించకుండా వసూలు చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లోని పార్కింగ్ సెంటర్లో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త బస్టాండ్ లోని పార్కింగ్ సెంటర్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి వినియోగదారులకు న్యాయం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# సీనియర్ సిటిజెన్ల పత్రిక ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల**

వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జిల్లా సంక్షేమాధికారి బి.నరేశ్ అన్నారు. మంగళవారం జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్ల పత్రికలను,చట్టం పై అవగాహన పుస్తకాలను జిల్లా సంక్షేమ అధికారి బి.నరేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.డబ్ల్యుఓ.నరేశ్ మాట్లాడుతూ తల్లిదండ్రులైన వయో వృద్ధులను పోషించక నిరాదరిస్తున్న, వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష



,జరిమాన విధించే వీలుందన్నారు. జిల్లాలో వయోధికుల రక్షణ,నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను, ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,జిల్లా కమిటీ ప్రతినిధులను అభినందించారు. సీనియర్ సిటిజెన్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్,కోరుట్ల ఆర్డీవో ఆనంద్ కుమార్ లు వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా జగిత్యాల జిల్లాను నిలిపారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వయోవృద్ధుల చట్టం పకడ్బందీగా అమలుకు జిల్లా కలెక్టర్లకు,పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కార్యాలయం సూపరింటెండెంట్ చంద్ర మోహన్,ఫీల్డ్ అధికారి కొండయ్య,జిల్లా, డివిజన్, మండలాల ,గ్రామాల సీనియర్ సిటిజెన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**- రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్ కు,మున్సిపల్ చైర్మన్ వినతి**

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యకు వినతిపత్రం అందజేసినట్లు రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు తెలిపారు.రెండవ ఆర్థిక కమిషన్ సమీక్ష సమావేశం ఉమ్మడి కరీంనగర్ పట్టణంలో నిర్వహించగా,ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాయికల్ మున్సిపల్ అభివృద్ధి, అలాగే పారిశుద్ధ్య నిర్వహణ,సిబ్బంది వేతనాలు, పట్టణ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష సమావేశంలో కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.రాయికల్ మున్సిపల్ గా ఏర్పడినప్పటి నుండి దిన దినం జనాభా పెరుగుతూ ఉండడంతో,నిధుల లేమి వల్ల రాయికల్ పట్టణంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టడం లేదని,కేవలం పట్టణంలో ఆస్తి పన్ను మీదనే పారిశుద్ధ్య నిర్వహణ,సిబ్బంది వేతనాలు, అభివృద్ధి పనులు మాత్రమే నిర్వహించడం జరుగుతున్నదని ఆయన కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.మున్సిపల్ కు కేవలం పట్టణ ప్రగతి నిధుల వల్ల అభివృద్ధి జరిగిందే తప్ప,గత సంవత్సరం నుండి ప్రభుత్వ నుండి ఎలాంటి నిధులు రావడంలేదని, దీంతో పట్టణంలో పారిశుద్ధ్య పనులు లోపించినవనీ,చెత్త తరలించే వాహనాలు చెడిపోయి,మరమ్మత్తులకు నోచుకోవడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం,ఆర్థిక కమిషన్ అధికారులు స్పందించి రాయికల్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు చైర్మన్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్థిక కమిషన్ మెంబర్ సెక్రటరీ స్మితా సబర్వాల్,కరీంనగర్ జిల్లా కలెక్టర్,కమిషన్ మెంబెర్స్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులు ఎంపీడీవోలు, మున్సిపల్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి ఆదర్శ పాఠశాలలో మంగళవారం మహిళా సాధికారత బృందం, షి టీం, సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి, షీ టీం వారు అందించే సేవల గురించి వివరించారు. బేటి బచావో బేటి పడావో స్కీం గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి తెలిపారు. సెల్ ఫోన్ వాడడం వల్ల వచ్చే నష్టాల గురించి, పిల్లల లో వ్యక్తిగత వికాసం ఎలా పెంపొందించుకోవాలి అనేదాని గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రవి కుమార్, షీ టీం ఏ ఎస్ ఐ అలి బెగ్, హెడ్ కానిస్టేబుల్ అహమద్ పాషా, సౌజన్య,పాఠశాల ఉపాధ్యాయులు, మహిళ సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ కే. అశ్విని ,టీమ్ మెంబర్స్ గౌతమి, స్వప్న,హేమ శ్రీ విద్యార్థిని విద్యార్థులను పాల్గొనడం జరిగింది.





## మున్సిపాలిటీలకు కేంద్రం నిధులు మంజూరు పట్ల హర్షం

**సూర్య- కోరుట్ల**

నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల కోరుట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ తన కార్యాలయంలో బిజెపి పట్టణ, మండల నాయకులతోఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం లోని మెట్పల్లికి 35 కోట్లు, కోరుట్లకు 37. 75 మున్సిపాలిటీలకు అమృత్ జల్ పరి యోజన పథకం ద్వారా ఈ నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ నిధులు మంజూరు చేపించినఎంపీ ధర్మపురి అరవిందు్కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పంచరి విజయ్ , గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, అంబల్ల సుదర్శన్, రాజేందర్, గణేష్,రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 70 వేల రూపాయలు విలువగల గొర్రెలు మాయం

**- నిర్లక్ష్యం లో నిఘా నేత్రాలు**

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో గొర్రెలు మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే ఎండపల్లి మండలం మారేడు పల్లికి చెందిన అల్లం వినోద్ గత కొంత కాలంగా గొర్రెలను పెంచుకుంటూ ,కుటుంబం మొత్తం జీవనం సాగిస్తున్నారు , ఈ క్రమంలో ఎంతో ఆశతో పెంచుకున్న ఐదు గొర్రెలు సోమవారం కనిపించకుండా పోవడంతో కన్నీరు మున్నీరు పెడుతున్నారు, సుమారు 70 వేల రూపాయల విలువ గల గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి గొర్రెలను ఎత్తు కెళ్ళారని, యజమని కుటుంబ సభ్యులయలు రో దిస్తున్నారు గొర్రెలు మాయమైన విషయాన్ని స్థానిక. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మారేడుపల్లి గ్రామంలోని నిఘా నేత్రాలు పని చేయడం లేదని నిఘా నేత్రాలు పని చేస్తే దొంగను త్వరగా పట్టుకోవడానికి అవకాశం ఉండేదని, నిఘా నేత్రాలు నిర్లక్ష్యంగా ఉండి ,పని చేయక పోవడం వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడతారని కచ్చితంగా ప్రతి గ్రామంలో నిఘా నేత్రాలు పనిచేయాలని వారు అన్నారు

## విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎస్.రజినీకాంత్**

**సూర్య జగిత్యాల**

కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉన్నత విద్య సంస్థలు కేంద్ర విశ్వ విద్యాలయలు అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే యూజీసీ కి భారీగా నిధులు కోత పెట్టారని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజినీ కాంత్ ఒక ప్రకటనలో ఆరోపించారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వడకపోవడం వల్ల ఏ విధంగా బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తారు అని ప్రశ్నించారు. మొత్తం బడ్జెట్ లో విద్యారంగానికి 2.6 శాతం కేటాయెంచరు,మొత్తం బడ్జెట్ లో 10 శాతం విద్యారంగానికి కేటాయెంచడాం వల్ల అందరికి ఉన్నత విద్య అందుతుంది విద్యార్థులకు యువత కు ఈ బడ్జెట్ లో మొండి చేయి ఉందని అని, వృత్తి విద్యా కోర్సులను ప్రోత్సాహించడం అంటే నూతన విద్య విధానములో భాగమే అని అన్నారు తెలంగాణ కు విభజన హామీ చట్టం ప్రకారం రాష్ట్రము లో ట్రిబుల్ ఐటీ మరియు డివిజన్ ఒక నవోదయ పాటశాల, ఏర్పాటు చేయాలి కేంద్ర బడ్జెట్ సవరించి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్( బి ఎం ఎస్) 70 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లో బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని ఇండస్ట్రియల్ పార్క్ , టవర్ సర్కిల్ లో కార్మికులు జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ 1955 వ సంవత్సరంలో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ పట్టణంలో బిఎంఎస్ పురుడు పోసుకుని నేడు భారత దేశంలో అతిపెద్ద కార్మిక సంఘం గా గుర్తింపు పొందినదన్నారు. మానవీయ దత్తోపంత్ తెంగడి ముందు చూపు తో బిఎంఎస్ ఇంతటి స్థాయికి చేరుకుందని, వ్యవస్థాపకుడైన తెం గడి కార్మికులంతా స్మరించు కోవాలన్నారు. 69 సంవత్సరాల కాలం లో బి ఎం ఎస్ దేశ వ్యాప్తంగా సిద్ధాంతం పరంగా పని చేసి అనేక మంది కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సఫలమై నేడు కార్మికుల గుండెల్లో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్ , నక్క అరుణ్, ఎండి సుల్తాన్, జి శివరామకృష్ణ , రేణిగుంట శంకర్, రమణ, భాను, నర్సయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హజ్రత్ షేర్ అలిబాబా 61వ ఉర్సు ఉత్సవాలు

**- ఘనంగా సందల్ మహోత్సవం.. ప్రత్యేక ప్రార్థనలు**

**- సందల్, చాదర్ సమర్పించిన దివంగత హాజీరాబి వారసులు**

**సూర్య కరీంనగర్ టౌన్**



అలుగునూర్ పరిధిలోని కరీంనగర్ శివారు కేబుల్ బ్రిడ్జి పక్కనే గల హజరత్ షేర్ అలీ బాబా రహ్మతుల్లా అలైహి 61వ ఉర్సు ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నగరంలో షాసాహబ్ మొహాల్ల నుండి స్థానిక ముస్లింలు, దర్గాహ్ వ్యవస్థాపకురాలు దివంగత హజ్రత్ హాజీరాబి, కుమారుడు హసన్ వారసుడైన అబ్దుల్ వసీం బారీ, ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో ర్యాలీగా సందల్ గ్రంథ లేపనంతో పాటు ప్రత్యేక చాదర్ ను తీసుకెళ్లి హజ్రత్ షేర్ అలిబాబా రహ్మతుల్లా అలైహి సమాధికి సందల్ పూసి, చాదర్ సమర్పించారు. అనంతరం దర్గాహ్ లో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలాన అలీముద్దీన్ నిజామి, జామ మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ రియజోద్దీన్ ఖాద్రి, మౌలాన ఖయుమ్ జియాయి, సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ మొయిజ్, ఫహీం, వాజిద్, యూసుఫ్, ఉమర్, అమాన్, జమాల్, అర్మాన్, ఉస్మాన్, అలీం, ఫైజ్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సయ్యద్ నదీమ్, సయ్యద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో బిర్యానీతో 2000 మంది ఉర్సుకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. కరీంనగర్, మానకొండూర్, నుస్తులపూర్, ఎల్ఎండి కాలనీ, చింతకుంట ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు దర్గాహ్ ఉర్సు ఉత్సవాలకు పోటెత్తారు. తిమ్మాపూర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## బహుళ జాతి సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

**ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు కరీంనగర్సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**సూర్య కరీంనగర్ టౌన్**



కార్పొరేట్ కంపెనీలకు బహుళ జాతి సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉందని, పేద ప్రజల ఆశలను ఆవిరి చేశారని..కరీంనగర్ జిల్లా కు నిధుల కేటాయింపు విషయంలో బిజెపి ఎంపీలు ఆశా జనకంగా బడ్జెట్ను మంజూరు చేయడంలో విఫలమయ్యారు.మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి బిజెపి ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ఈ బడ్జెట్ కనిపిస్తోంది. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో మరోసారి పేద ప్రజలపై ప్రతాపాన్ని చూపించింది. కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరే విధంగా పేద ప్రజలకు నిరాశ కలిగించే విధంగా మోడీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టి వారి పేద ప్రజల వ్యతిరేక విధానాన్ని మరోసారి ప్రదర్శించింది.లిజిల్లా, రాష్ట్ర ప్రయోజనాల కోసం బడ్జెట్లో నిధుల కేటాయింపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రాష్ట్ర అభివృద్ధి విషయంలో వారికున్న చిత్తశుద్ధి ఏపాటిదో తేటతెల్లమైంది.